హైదరాబాద్ వార్త

సండే ఫన్‌డే పునఃప్రారంభంతో నేడు ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : సండే ఫన్‌డే పునఃప్రారంభం నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.ఫార్ములా ఈ రేసింగ్ కారణంగా గత కొన్ని వారాల నుంచి సండే ఫన్‌డే కార్యక్రమాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇకపై ప్రతి ఆదివారం సాయంత్రం సండే ఫన్‌డే కార్యక్రమం నిర్వహించనున్నారు. ట్యాంక్‌బండ్ సందర్శకుల కోసం పరిసర ప్రాంతాల్లో నాలుగు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు.కాగా సరికొత్త ఆటవిడుపులతో ట్యాంక్‌బండ్‌పై ఈ ఆదివారం సన్‌డే ఫన్‌డే నిర్వహిస్తున్నట్లు పురపాలకశాఖ స్పెషల్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్ ట్విట్టర్‌లో ప్రకటించారు.

ప్రత్యేక ఆకర్షణగా మ్యూజికల్ ఫౌంటెయిన్.. ఇకపై హుస్సేన్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెయిన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సాగర్ నీటిలోని మ్యూజికల్ ఫౌంటెయిన్ రాత్రి 7, 8, 9, 10 గంటల సమయాల్లో ప్రతి గంటకోసారి 15 నిమిషాల పాటు 5-6 ట్యూన్‌లతో అలరించనుంది. దీన్ని రూ.17 కోట్లతో హెచ్‌ఎండిఎ ఏర్పాటు చేసింది.

ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంపై మరోసారి అధికారుల రూట్‌మ్యాప్ పరిశీలన

- ఎయిర్‌పోర్టుకు మెట్రో మైండ్‌స్పేస్ జంక్షన్ దాటడం సవాలే
- ఇక్కడ అండర్‌పాస్, మధ్యలో రోటరీ, పైన ఫ్లైఓవర్
- ఈ మూడు అడ్డంకులను అధిగమించేందుకు ప్రత్యేక స్పాన్ : మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి

ఎయిర్‌పోర్టు మెట్రో కారిడార్ హైలెట్స్

పొడవు: 31 కిలోమీటర్లు. ఎలివేటెడ్ వే: 27.5 కిలోమీటర్లు. రోడ్ వే: 1 కిలోమీటర్. అండర్ గ్రౌండ్ వే: 2.5 కిలోమీటర్లు. వేగం: గరిష్టంగా 120 కిలోమీటర్లు. ఫ్రీక్వెన్సీ: 2.5 నిమిషాలు (పీక్ ఆవర్స్). సమయం: 26 నిమిషాలు. స్టేషన్లు 8 లేదా 9 (ప్రతిపాదన ప్రకారం). ప్రారంభం: రాయదుర్గం టెర్మినల్ (నూతనంగా). నిర్మాణం సమయం : 36 నెలలు. అంచనా వ్యయం: 6,250 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో నిర్మాణంపై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. మైండ్ స్పేస్ ఉంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 31 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ నిర్మించనున్నారు. ఇప్ప టికే పలు మార్లు ఈ మార్గాన్ని పరిశీలించిన అధికారులు మరోసారి రూట్ మ్యాప్ పరిశీలన చేపట్టారు. మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు, సంబంధిత శాఖల ఉన్న తాధికారులు శనివారం ప్రత్యక్షంగా రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ప్రధానంగా రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి నానక్‌రామ్‌గూడ జంక్షన్ వరకు మెట్రో నిర్మాణానికి అతిక్లిష్టమైన ప్రాంతంగా ఉంది. ఈ మార్గంలో మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద అండర్‌పాస్, మధ్యలో రోటరీ, పైన ఫైఓవర్ ఒకదాని మీద ఒకటి ఉన్నాయి. ఈ ప్రాంతంలో మెట్రో నిర్మాణం ఏ విధంగా చేపట్టాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై స్థానిక ఇంజినీర్లకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ "రాయదుర్గం స్టేషన్-నానక్‌రామ్‌గూడ జంక్షన్ వరకు మెట్రో నిర్మాణం అతి క్లిష్టమైనది. 21 మీటర్ల ఎత్తులో మైండ్‌స్పేస్ జంక్షన్ దాటడం సవాలుతో కూడుకుంది. అండర్‌బాస్, మధ్యలో రోటరీ, ఫ్లైఓవర్ ఉన్నాయి. ఈ మూడు అడ్డంకులను దాటేందుకు ప్రత్యేక స్పాన్‌ను అక్కడికక్కడే నిర్మించే విధంగా పరిశీలిస్తున్నాం. ఎయిర్‌పోర్టు మెట్రో పిల్లర్లను ఫ్లైఓవర్ పిల్లర్లకు దూరంగా నిర్మించాల్సి ఉంది. అత్యుత్తమ ఇంజినీరింగ్ పరిష్కారాల కోసం అధ్యయనం చేస్తున్నాం. ఇక్కడి సాంకేతిక సవాళ్లను ఎదుర్కొని పరిష్కార మార్గాలను సూచించేందుకు ఈ మార్గంలో తనిఖీలు చేశాం" అని వివరించారు.

ఈ ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ మెట్రోకు చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఆ ప్రత్యేకతలు ఏంటో చూద్దాం..

రాయ దుర్గం మెట్రో స్టేషన్ నుంచి 0.9కిలో మీటర్ల దూరంలో ఎయిర్ పోర్టు టెర్మినల్ నిర్మాణం. ఎయిర్ పోర్టు మెట్రో స్టేషన్లు క్లోజ్డ్ సర్క్యూట్‌తో ఉంటాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో కార్గోలైన్, వేర్వేరుగా ప్యాసింజర్ లైన్ రెండు స్టేషన్లు. ఆరు బోగీలు నిలిపేలా మెట్రోస్టేషన్ నిర్మాణం. తొలి దశలో మూడు బోగీలు మాత్రమే.

నగరం శివమయం

ఓం నమః శివాయ..హరహర మహాదేవా..శంభో శంకర..అంటూ శివ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.హర నామ స్మరణతో మహానగరం పులకించింది. మహా శివరాత్రి రోజున శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలతో శైవ క్షేత్రాలు భక్తిపారవశ్యంతో ఉప్పొంగాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. తెల్లవారు జామునుంచే శైవక్షేత్రాలన్నీ మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి.

కీసరగుట్టలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : భక్తులతో ఆలయాలు కళకళలాడాయి. శివారులోని కీసర గుట్ట క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున గర్భాలయం లోని మూల విరాట్‌కు సామూహిక అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయానికి లక్షల్లో భక్తులు తరలివెళ్లి శ్రీరామ లింగేశ్వరుడిని దర్శించుకున్నారు. నగరంలోని పలు ఆలయాలకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. నల్లకుంట, అమీర్‌పేట, బేగంపేట, అలకాపురిలోని శ్రీ శంకరమఠం భ్రమరాంబ మల్లికార్జునస్వామి తదితర దేవాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణోత్సవం కన్నులపండువగా సాగింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 స్వయంభు లక్ష్మీ నర్సింహాస్వామి దేవాలయంలో హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం నర్విహించారు. బ్రహ్మకుమారీస్ ప్రాంగణంలో శివలింగాల ప్రదర్శన ఆకట్టుకుంది. లోయర్‌ట్యాంక్‌లోని రామకృష్ణమఠంలో మియాపూర్ ధర్మపురి క్షేత్రంలో, చిక్కడపల్లి వెంకటేశ్వరాలయంలో భక్తుల అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

గోషామహల్.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని వివిధ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.పరమశివునికి ఇష్టామైన రోజు కావడంతో శివ భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. హర నామస్మరణతో శివాలయాలు మార్మోగాయి.అదిదేవుడు భోళాశంకరుడిగా.. కళ్యాణకరుడు.. మంగళకారుడు.. శుభకరుడిగా పలు ఆలయాలల్లో భక్తు లచే పూజలందుకున్నాడు. మహాశివరాత్రిని పురస్కరించుకుని అఖిలాండ బ్రహ్మాండ నాయ కుడైన పరమశివుని కొలువుదీరిన పురానాపూల్‌లోని మూసినది ప్రహారీ అనుకుని ఉన్న చారిత్రాత్మకమైన శివాలయంలో నగరం నలుమూల నుంచి తెల్లవారు జామునుంచే భక్తులు తరలివచ్చి అబిషేకాలు, ప్రత్యేక పూజలను భక్తి శ్రద్ధలతో చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులను క్యూలో పంపించారు.ఈసందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.సిబ్బందితో కలిసి ట్రాఫిక్ జాం కలుగకుండా తగిన చర్యలు చేపట్టారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి రంగులు వేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలకరించారు.కాగా గోషామహల్ నియోజకవర్గంలోని గౌలిగూడ, ఉస్మాన్‌షాహి,బేగంబజార్, అబిడ్స్, రాంకోఠి, సుల్తాన్‌బజార్, ఇసామియాబజార్, దూల్‌పేట, నాంపల్లి, హిందీనగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలలో కూడా శివ పూజలను నిర్వహించేందుకుగాను తెల్లవారు జామునుంచే భక్తులు తరలివచ్చారు.అబిడ్స్‌లోని ఇస్కాన్ మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.పలు ఆలయాలలో భక్తులతో కిటకిటలాడాయి.

అన్నను కత్తితో పొడిచి చంపిన తమ్ముడు

ఇంటి అద్దె విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: సొంత అన్నదమ్ముల మధ్య చిన్న విషయానికి గొడవ జరిగింది. ఏదో ఆస్తుల విషయమో ..అంతస్తుల విషయమో కాదు.. కేవలం ఇంటి అద్దెవిషయంలో గొడవ జరిగింది. అదికాస్త ముదిరి పాకాన పడింది. అంతే ఒకరు చపాతీ కర్రందుకుంటే.. మరొకరు కూరగాయలు కోసే కత్తి అందుకున్నారు. మొత్తానికి సిల్లీ రీజన్‌కు అన్న ప్రాణంపోయింది. ఈ సంఘటన బంజారాహిల్స్ పిఎస్ పరిధిలో జరిగింది. అస్సాంకి చెందిన ఇద్దర అన్నదమ్ములు గౌతమ్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో నివాసం ఉంటున్నారు. ఇంటి అద్దె చెల్లించే విషయంలో అన్న అంజన్‌బోరాకి తమ్ముడి రంజన్ బోరాకి మధ్య గొడవ జరిగింది. ఘర్షణ పెద్దదవడంతో తమ్ముడిని అన్న చపాతీ కర్రతో కొట్టాడు. దీంతో ఆవేశానికి లోనైన తమ్ముడు రంజన్‌బోర.. అన్నని కూరగాయల కత్తితో కడుపులో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తమ్ముడిని అదుపులోకి తీసుకున్నారు.

వీధిలైట్లు వెలగడం లేదు

బేగంపేట ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో గడచిన కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదంటూ స్థానికులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదంటూ బస్తీ వాసి టీడీపీ బేగంపేట డివిజన్ అధ్యక్షుడు వాహెద్ ఆరోపించారు.ఈ విషయాన్ని తాను వీధిలైట్ల విభాగం అధికారుల దృష్టికి తీసికెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదని వాహెద్ ఆరోపించారు. వీధిలైట్లు లేకపోవడంతో బస్తీ వాసులతో పాటు ఈ ప్రాంతంలో మజీద్, దర్గాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వీధిలైట్లు వెలిగేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

కీసర గుట్ట జాతరకు వెళ్లే స్పెషల్ బస్సులకు పాస్‌లు చెల్లవ్ : డిఎం రాంమోహన్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: గ్రేటర్ శివారు ప్రాంతంలో ఉన్న కీసరగుట్టకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్. రాంమోహన్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కీసరగుట్ట జాతరకు వెళ్లే ప్రయాణికులు, భక్తుల సౌకర్యార్థం సికింద్రాబాద్ స్టేషన్ బ్ల్యూసీ హోటల్ నుంచి 24 గంటల పాటు బస్ సర్వీస్‌లు నడుపుతున్నామన్నారు. అయితే కీసర గుట్ట జాతరకు వెళ్లే స్పెషల్ బస్సుల్లో టీ.ఏ.వైఎల్ (డేపాస్), వివిధ రకాల జనరల్ పాస్‌లు చెల్లవని ఆయన తెలిపారు. కీసర గుట్ట జాతరకు వెళ్లే ఒక్కొక్కరికి 60 రూపాయల టికెట్ ధర ఉంటుందన్నారు.

సమాజంకు మనం ఏమి ఇచ్చాం అనేదే ముఖ్యం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:సమాజం మనకు ఏమి ఇచ్చింది అనేది ముఖ్యం కాదని, మనం సమాజంకి ఏమి ఇచ్చామనేదే ముఖ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు. శనివారం ఆర్కేపురంలోని బాబు జగ్జీవన్‌రావు భవనంలో పీపుల్ ఫర్ ఇండియా ఐదవ వార్షికోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంపిటీషన్ 2023 నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ సత్పతి, యాదాద్రి బువనగిరి జిల్లా ఎడిషన్ కలెక్టర్ దీపక్, యాదాద్రి డిఈఓ నారాయణరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోబోటిక్ కాంపిటీషన్ పోటీలు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాదన్నారు. బువనగిరి జిల్లాలో పిఎఫ్ఐ తరఫున ఏర్పాటు చేసిన 198 మొబైల్ లైబ్రరీలు విద్యార్థులలో పుస్తక పఠనాన్ని అలవర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతయి అన్నారు. అనంతరం పీపుల్ ఫర్ ఇండియా ప్రెసిడెంట్ సూరజ్ మాట్లాడుతూ ఐదవ సారి రాష్ట్ర మొత్తం మీద 350 స్కూల్లలో కాంపిటీషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కిచెన్ షెడ్, కంప్యూటర్స్, స్మార్ట్ టీవీస్, ప్రింటర్స్, సౌండ్‌బాక్స్ లాంటి వస్తువులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

రస్కరించుకొని రాజన్న గుట్టపై ఉన్న శివలింగానికి అభిషేకార్చనలు చేస్తున్న మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్

వైభవంగా జరిగిన శివరాత్రి వేడుకలు

నార్సింగి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : గండిపేట మండంలో హిందువులు అత్యంత భక్తి,శ్రద్ధల మధ్యన జరుపుకునే "శివరాత్రి" వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధుల్లో ఉన్న శివాలయాలన్నీ వేలాది మంది భక్తజనులతో కిటకిటలాడాయి. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 9.గంటల వరకు భక్తులు శివలింగాలకు జల,పాల,పళ్ల,ఆకుల అభిషేకాలు చేసేందుకు ఎగబడ్డారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సాంప్రదాయ బద్దంగా పూజారులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు భక్తుల తాకిడిని ముందుగానే అంచన వేసి భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేసిన భక్తజనమంతా సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆలయాల వద్దకు వచ్చి పళ్లు తిని, ఇతరులకు పంచిపెట్టి ఆనందపరవశులయ్యారు. కిస్మత్‌పూర్‌లోని శ్రీకృష్ణ ఆలయం, బండ్లగూడలోని కాళీమందిర్, హైదర్షాకోట్‌లోని విజయగణపతి ఆలయం, గంధంగూడలోని వేంకటేశ్వరాలయం, మణికొండ, పుప్పాలగూడలోని శివాలయాలు, ఖానాపూర్ రాజన్న గుట్టల వద్ద భక్తజనులు పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిదులు సైతం పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు. బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, శ్రీలత సురేష్‌గౌడ్, లతా ప్రేమ్‌గౌడ్ తదితరులు శివాల యాల్లో పూజలు నిర్వహించారు. నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నేత గొల్ల స్వరూప నాగేష్ యాదవ్, కౌన్సిలర్లు జి.శివా రెడ్డి, పత్తి శ్రీకాంత్, విజిత ప్రశాంత్ యాదవ్, ఉషారాణి, కిరణ్, అమరేం దర్‌రెడ్డి, యాదమ్మ తదితరులు, మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు శివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు

ఏప్రిల్ 30న ఎన్నికలు * ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన రక్షణ శాఖ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు ఏప్రిల్ 30న జరగనున్నట్లు రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ రాఖేష్ మిట్టల్ ఎన్నికల షెడ్యూల్ గెజిట్ విడుదల చేశారు. దేశంలోని 57 కంటోన్మెంట్ బోర్డులకు వచ్చే ఏప్రిల్ 30న నిర్వహించాలని రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి ఎన్నికలు 2015 జనవరి 11న ఎన్నికలు జరిగాయి. 2020 ఫిబ్రవరి 10 నాటికి పాలక వర్గం గడువు ముగిసింది. అప్పటికి బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు కాకపోవడంతో రక్షణ శాఖ బిజెపి పార్టీకి చెందిన జె. రామక్రిష్ణకు 6 నెలల పాటు నామినేటెడ్ బోర్డు సభ్యుడుగా ఉత్తర్వులు జారీ చేసింది. 2021 ఫిబ్రవరి నుంచి 2021 ఆగస్టు వరకు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ పదవిలో ఉండేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వారుత నామినేటెడ్ సభ్యుడి పదవి కాలన్నీ పొడగిస్తున్నారు. అదే విధంగా ఈ నెల 6వ తేదీన నామినేటెడ్ సభ్యుడి పదవికాలన్నీ మరో 6 నెలల పాటు పొడిగించినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వచ్చే ఆగస్టు 10 వరకు రామక్రిష్ణ నామినేటెడ్ సభ్యుడిగా ఉండాల్సింది.ఈ నెల 17వ తేదీన దేశంలోని 57 కంటోన్మెంట్ బోర్డులకు ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేస్తూ వచ్చే ఏ ప్రిల్ 30న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రక్షణ శాఖ ప్రకటించింది. బోర్డు ఎన్నికలు 2006 యాక్ట్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఎన్నికలు రాజకీపార్టీలకు అతీతంగా ఎన్నికల గుర్తులు ఉంటాయి. గతంలో కంటోనె ్మంట్ బోర్డు అధికారులు నిర్వహించిన రిజర్వేషన్ల లక్కీడ్రాలో 1,3,4,7 వార్డులు జనరల్ వార్డులు కాగా, 2,5,6 వార్డులు మహిళలకు కెటాయించారు. అదే విధంగా 8వ వార్డు ఎస్సీ రిజర్వుడ్ వార్డుగా ప్రతిపాదనల ప్రకారం జరగనున్నాయి.

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల తేదీ ఖరారుతో కంటోన్మెంట్‌లో రాజకీయ వేడి

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 30న నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు కావడంతో కంటోన్మెంట్‌లోని 8 వార్డులలో ఎన్నికల వేడి, రాజకీయ చర్చకు తెరలేపింది. అ వార్డులలోని రాజకీయ నాయకులు, అశావాహులు బోర్డు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమౌతున్నారు. 2 సంవత్సరాల తరువాత ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో కంటోన్మెంట్‌లో రాజకీయ వేడి జోరుగా కొనసాగుతుంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల గుర్తులు పరిగణలోకి తీసుకోవడం లేదు. టికెట్ల కోసం బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి పార్టీల నాయకులు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కంటోన్మెంట్ బోర్డులో 8 వార్డులు ఉన్నాయి. గతంలో పనిచేసిన మాజీ బోర్డు సభ్యులు తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా బిజెపి కూడా 8వ వార్డులలో గట్టిపట్టు సాధించింది. కంటోన్మెంట్‌లోని 8 వార్డులను తామే కైవసం చేసుకుంటామని అటు బిఆర్ఎస్, బిజేపీ పార్టీల ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

12 గంటల పాటు నిర్విరామ సినీపాటల గానం.. అరుదైన ప్రయోగం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: వర్ధమాన గాయకుడు సంపత్‌కుమార్ సినీ పాటల గానంలో అరుదైన ప్రయోగంతో ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. శనివారం రాత్రి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ సాయి లలిత మ్యూజిక్ అకాడమి నిర్వహనలో సంపత్‌కుమార్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు సుస్వరంగా ఆలపించి అరుదైన ప్రయోగానికి శ్రీకారం చుట్టి విజయం సాధించారు. 1950 నుంచి విడుదలైన తెలుగు సినిమాలలోని ఘంటసాల, ఎస్పీ.బాలు,పీబీ. శ్రీనివాస్, రామకృష్ణ పాడిన పాటలను తన గళంలో నిర్విరామంగా పాడి విశేష ప్రేక్షక ప్రశంసలతో ముగించారు. సహగాయకులుగా లలితారావు, శశిరేఖ, జ్యోతిక, అనూష, లక్ష్మీభారతి, రామలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేశ్ పాల్గొని ప్రసంగిస్తూ 12 గంటల పాటు నిర్వారామంగా పాడాలంటే స్టెమీనా కావాలని, సంపత్ గొంతులో చివరి పాట వరకు మాధుర్యం ఉందని అన్నారు. అతిథులుగా స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, డాక్టర్ టి.వి.రావు, గోర్తి చంద్రశేఖర్, వినోద్‌బాబు పాల్గొని అభినందించారు.

ఆధ్యాత్మికతతోనే ఆత్మశుద్ధి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్పా గ్రామ శివారులో గల మరకత శివాలయంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జరిపిస్తూ చేపట్టే ఉపవాసం దీక్షలు, రాత్రి జాగరణ, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆత్మశుద్ధి, పరివర్తన కలుగుతాయని చైర్‌పర్సన్ తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలన్నారు.

బైక్ రేసింగ్

ఇండియన్ లార్జెస్ట్ రేజింగ్ చాంపియన్ శామీర్‌పేట్‌లో శనివారం జరిగింది. ఈ బైక్ రేసింగ్‌లో రేజర్లు పాల్గొన్నారు. వీక్షించడానికి ప్రజలు తరలివచ్చారు

కొత్త పోలీసుస్టేషన్ ఏర్పాటుపై ప్రజల హర్షం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లో అతి త్వరలో నిర్మితమయ్యే నూతన పోలీస్ స్టేషన్‌పట్ల స్థానికంగా ప్రజలు హర్షిస్తున్నారు. సుదూరంలో ఉన్నటువంటి సైఫా బాద్ పోలీస్ స్టేషన్‌కు బదులుగా ఇక్కడ స్టేషన్ అందరికి అందు బాటులో ఉండే అవకాశం ఉంటుందని వారు సూచిస్తు న్నారు. స్థానికంగా ప్రజలే కాకుండా పలు సేవాసంస్థల అసో సియేషన్ ప్రతినిధులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతాల, నియోజక వర్గాల వారిగా మంచి నిర్ణయం అంటూ కొందరు పేర్కొంటున్నారు. సమీపంలో ఉంటే మరింత మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందని మరికొందరు భావిస్తున్నారు.

అత్తాపూర్‌లో అయుష్మాన్ భారత్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని నందిముస్లాయిగూడ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన అయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని చేవెళ్ల పార్లమెంట్ నియెజకవర్గం బిజెపి కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అయుష్మాన్ భారత్ పథకంలో పేరు నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరికి ఐదు లక్షల రూపాయల హెల్త్ ఇన్సూ రెన్స్ లభిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి గొరిగె రాజు, బిజెపి నాయకులు జయానంద్ రెడ్డి, కాకుళారం కృష్ణ, సాయి యాదవ్, పవన్ తోర్నే, విశాల్ ఠాకూర్, నందు, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: 33/11కేవీ జీడిమెట్ల సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం సబ్‌స్టేషన్ పరిధి లో విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలి పారు. సంజయ్‌గాంధీ నగర్, ఎన్ఎల్‌బి నగర్, న్యూ షాపూర్ నగర్, హెచ్ఎంటీ సొసైటీ, ఏపీఐఐసీ కాలనీ, ఇండస్ట్రియల్ ఏరియా ఫేజ్1,2,5, ఎస్‌వీసీఐఈ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

రేపు ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభను ఫిబ్రవరి 20వతేదీ సోమవారం ఉదయం బడంగ్‌పేట్‌లోని జిఎంఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్‌బోర్డు మాజీ సభ్యులు నక్కా యాదగిరి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల శ్రీకాంత్‌రెడ్డి, నేమాల జెనర్జీ శనివారం మింట్‌కాంపౌండ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జిల్లాల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ పెద్దసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే కార్మికులకు లక్షఉచిత భీమా పాలసీ సదు పాయం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, స్థానిక నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మల్లేష్, లక్ష్మణ్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేళ.. వెల్లివిరిసిన మతసామరస్యం

భక్తులకు పండ్లు పంపిణీ చేసిన మజ్లిస్ ఎమ్మెల్యే

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: మహాశివరాత్రివేళ మతసా మరస్యం వెల్లివిరిసింది. శివరాత్రి పర్వదినం సందర్భం గా మజ్లిస్ నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ భక్తుల కు పండ్లు పంపిణీ చేశారు. శనివారం ఖైరతాబాద్ చింతల్‌బస్తీలో ఉన్న శివాలయాలకు వచ్చే భక్తులకు ఆలయం ముం దు పండ్లు పంచారు. ఒక ప్రజాప్రతినిధిగా కులమతాలకు అతీ తంగా శివరాత్రిరోజు ఉపవాసం ఉండే భక్తుల కోసం ఈపండ్ల పంపిణీ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అంగరంగ వైభవోపేతంగా లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: యాదగిరీశుడి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర అంగరంగ వైభవోపేతంగా శనివారం జరిగింది. స్థానిక మాజీ కార్పొరేటర్ టి.శైలజాగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా గత 29 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ యాత్ర చిక్కడపల్లికి చేరుకోగానే రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ సతీమణి కె.ఉమాలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు టి.శైలజాగోపాల్, అరుణ జయేందర్‌బాబులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమా లక్ష్మణ్ మాట్లాడుతూ 12 అడుగుల ఎత్తుగల స్వామివారు, అమ్మవార్ల విగ్రహాలతో దేదీప్యమానంగా వెలిగే అఖండ జ్యోతితో ప్రత్యేకంగా అలంకరించబడిన వాహనంపై వేంచేసి ఉన్న స్వామివారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో టి.గోపాల్, జయేందర్‌బాబు, వన జా, పద్మజ, ఉమ, వర్షిత, పి.నర్సింగరావు, వాణీశాస్త్రి, శంకర్ గౌడ్, సురేశ్, రాజు, కావువాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనలో ముందుకు రావాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: విద్యార్థులు 10వ తరగతి నుంచే లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని వక్తలు అన్నారు. పరీక్షలంటే భయపడకుండా ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రిపరేషన్‌కు సమయాన్ని చక్కగా వినియోగించుకోవాలని ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో అంబర్‌పేట రోజ్‌బడ్స్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను, విభిన్నకళలను ఆయా సన్నివేశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కె.రూపారెడ్డి, అకాడమిక్ టెక్నికల్ డైరెక్టర్ కె.కౌశిక్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

మణికొండలో జరిగిన శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు

లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతియాత్రలో ఎమ్మెల్యే

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి 29వ అఖండ జ్యోతియాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ప్రతి ఏటా మహా శివరాత్రి పర్వదినాన బర్కత్‌పురలోని యాదగిరిభవన్ నుంచి ప్రారంభమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవాలయానికి చేరే అఖండ జ్యోతియాత్ర ప్రారంభోత్సవ కార్యక్ర మంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంక టేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడు తూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ అఖండ జ్యోతియాత్ర యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి 21వ తేదీన సాయంత్రం స్వామివారి బ్రహ్మోత్సవాల అంకురార్పణ సమయానికి చేరుతుందని చెప్పారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజుల పాటు అక్కడ కొన్ని లక్షలమందికి దర్శనం ఇస్తుందని, అంతటి మంచి సాంప్రదాయ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబుతో పాటు అశేషభక్త జనవాహినితో పాటు అర్చకులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చెత్త తొలగించకుండా కాల్చివేస్తున్నారు

మయూరి మార్గ్‌లో చెత్త కుప్పలను తొలగించకుండా కాల్చివేసిన దృశ్యం

బేగంపేట ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : బస్తీల్లో చెత్తను ఎప్పటి కప్పుడు తొలగించాల్సి ఉండగా పేరుకు పోయిన చెత్తకుప్పలను జీహెచ్ఎంసీ సిబ్బంది అక్కడే కాల్చివేస్తుండటంపై బేగంపేట మయూరి మార్గ్ కు చెందిన బాలశంకర్ జీహెచ్ఎంసీ అధికారు లకు ఫిర్యాదు చేసారు. చెత్త కుప్పలను తొలగించకుండా రోడ్లపై ఎక్కడి కక్కడ కుప్పలు చేసి వాటిని అక్కడే కాల్చి వేస్తుండటంతో అందులో ఉన్న ప్లాస్టిక్ తదితరాల వ్యర్థాల పొగ పీల్చిన వారు రోగాల పాలవుతున్నారని, ఆయన అధికారులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో చెత్తను సేకరించే వాహనాలు కేవలం నివాస గృహాల వద్ద మాత్రమే చెత్తను సేకరిస్తున్నారని, వీధులలో పేరుకు పోయిన చెత్తను తీసుకెళ్లడంలేదని వివరించారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఇక నైనా దృష్టి సారించి వీధులలో చెత్తను కాల్చివేయకుండా చెత్త వాహనాలలో తరలించాలని బాల శంకర్ విజ్ఞప్తి చేసారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, దేవాదాయ శాఖ ట్రైబ్యునల్ సభ్యుడు ఇ.శ్రీనివాసరావు హా జరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, ఆలయం మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, రవిశంకర్‌గుప్త, పున్న సత్యనారాయణ, మేడి సురేశ్, ముచ్చకుర్తి పద్మ, బల్ల ప్రశాంత్, ఆలయం ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, రమణ, అర్చకులు కె.కృష్ణమూర్తి, బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, జి.పురుషోత్తమచారి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మమాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకాలు, ఏకవార రుద్రాభిషేకాలు, ఏకవార రుద్రాభిషేకాలు, శ్రీమహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణమహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో శివాలయాలల్లో మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ పూజలు

ముషీరాబాద్ నియోజకవర్గంలోని శివాలయాలల్లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ మహాశివరాత్రి సందర్భంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, కె.బల్వంత్‌రెడ్డి, జిఎస్.దశరథ్, అంజియాదవ్, పాశం అనీల్‌యాదవ్, మేడిసురేశ్, మురళీమోజెస్, రమేశ్ గౌడ్, సురేందర్‌రావు, రజనీకాంత్, ప్రభు, బబ్లూయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల ప్రతినిధులు అంజన్‌కుమార్ యాదవ్‌కు తీర్థప్రసాదాలను అందించారు.

శివా టెంపుల్ పూజల్లో పాల్గొన్న టీ.ఎన్.శ్రీనివాస్

కంటోన్మెంట్.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ 2వ వార్డు శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజలకు బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమార్ ముదిరాజ్, ధన్‌రాజ్, శ్యామ్‌రెడ్డి, కుమార్ గౌడ్, నర్సింహా, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళి ఆలయంలో శివపార్వతుల కల్యాణం

బేగంపేట.. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆలయంలో శ్రీమహాకాళేశ్వర సహిత వీరబద్రస్వామి శివపార్వతుల కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి దంపతులు, సురిటి కామేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వేణుమాధవ శర్మ, రామకృష్ణ శర్మ, ప్రధాన అర్చకులు రామతీర్థ భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: మహాశి వరాత్రి వేడుకలు ఘట్‌కేసర్ మండలంలో వైభ వంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీలు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశాయి. మహాశివ రాత్రి పర్వది నాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్, మండల ప్రజలు భక్తి శద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని పలు శివాలయాలను విద్యుత్‌దీపా లతో అలంకరించారు. హనుమకొండ జిల్లా ఐనవోలు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో శ్రీమల్లికా ర్జునస్వామి దర్శనం కోసం భక్తులు వెళ్లారు. ఘట్ కేసర్ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.పా వని జంగయ్యయాదవ్, ఆర్‌బి ఎస్ సమన్వయకర్త కె.అంజిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు శివారాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలుగుసాహిత్య చరిత్రలోనే నూతన ఒరవడి 'తెలుగు గజల్ గానం'

రవీంద్రభారతి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ప్రముఖ సాహితీవేత్త, గజల్స్‌క్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన తెలుగు గజల్ గానం తెలుగు సాహిత్య చరిత్రలోనే నూతన ఒరవడిని సృష్టించాయని సుప్రసిద్ధకవి, విమర్శకుడు డా. బిక్కి కృష్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రాజావాసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలుగు గజల్ చరిత్రలో ప్రప్రథమంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గజల్‌క్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన తెలుగు గజల్ గానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిక్కి కృష్ణ, ఆవిష్కర్తగా ప్రముఖకవి, కథారచయిత, గనులు-భూగర్భశాఖ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ డా. వి.డి.రాజగోపాల్, ఆనంద్, కవి సూరారం శంకర్, రచయిత్రి మల్లీశ్వరి తదితరులు పాల్గొని తెలుగు గజళ్ళ సంపుటి కైరవి ఆవిష్కరించి ప్రసంగిస్తూ మల్లీశ్వరి 14 ప్రక్రియల్లో ప్రత్యేకశైలిలో గజల్స్ రచించారని, తెలుగు సాహిత్య ప్రక్రియల్లో ఆమె సుస్థిరంగా నిలిచిపోతారని, ఆమె ఆరు ప్రపంచ రికార్డులను కైవసం చేసుకున్నారని కొనియాడారు. సభకుముందు ప్రముఖ గాయకులు లక్ష్మీభవాని, రుక్మిణి, జయశ్రీ గంగూలీ, శాంతినిర్మల తదితరులు ఆలపించి గజల్స్ విచ్చేసిక ప్రేక్షకులకు మహదానందాన్ని, ఆహ్లాదాన్ని అందించి ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నవరసభరితం ఆముక్తమాల్యద కూచిపూడి నృత్యనాటకం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : అభినయవాణి నృత్యనికేతన్, రింద శరణ్య సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శింపబడిన ఆముక్తమాల్యద కూచిపూడి నృత్యనాటకం రసరమ్యం, నవభరితంగా సాగింది. ఆముక్తమాల్యద కవితా సంకలనానికి గురువు బాలాత్రిపుర సుందరి నృత్యరీతులు సమకూర్చారు. ఆముక్తమాల్యద ప్రతీ తెలుగు సాహిత్యాభిమానిలో గర్వావన్ని రేకెత్తిస్తుంది. కవిరాజు శ్రీకృష్ణదేవరాయల గొప్ప సామ్రాజ్యంతోపాటు ఆయన చైతన్య వంతమైన వ్యక్తిత్వం ద్వారా సాగిన సాహి త్య, సామాజిక, సాంస్కృతిక, మత ప్రవా హాల ఏకీకృత సమ్మేళనానికి ఆముక్తమా ల్యద ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రధాన కథనంలో ఆండాళ్-గోదాదేవి కథ, రంగనాథునిపై ఆమెకున్న అపరిమితమైన ప్రేమ ఇమిడి ఉంది. ఈ నృత్యరూపకానికి డా. టి.కె.చూడామణి స్క్రిప్ట్ వర్క్‌చేయగా, డా. టి.కె.సరోజ సంగీతం అందింది ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ ఆముక్తమాల్యద కూచిపూడి నృత్యరూపకాన్ని అభినయవాణి నృత్యనికేతన్ విద్యాం స్థులు, పలువురు స్వతంత్ర కళాకారులు, పలువురు సంగీత విద్వాంసులు, ఇతర సాంకేతిక నిపుణులు కలిసి ఈ అద్భుత దృశ్యాన్ని ప్రదర్శించి కనువిందు చేశారు.

ఆముక్తమాల్యద కూచిపూడి నృత్యరూపకంలోని దృశ్యాలు

శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న వ్యాపారి అజయ్ కుమార్ అగర్వాల్ తదితరులు, శివాలమ ప్రాంగణంలో పూజారితో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో భక్తుల రద్దీ, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్, భక్తులు

పూజలు చేస్తున్న ముప్పిడి సీతారాంరెడ్డి, చైర్మన్ మాచునూరి రాజలింగంలు, శివాలయంలో పూజలు చేస్తున్న లింగ్విస్టిక్‌సెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌సింగ్

శివనామ స్మరణతో మారుమ్రోగిన నగరం

చార్మినార్.. హైదరాబాద్ పాతనగరంలోని అన్ని శివాలయాలలో శనివారం ఎంతో వైభవంగా శ్రీ శివరాత్రి మహోత్సవాలు జరిగా యి. భక్తులు భక్తి శ్రద్ధలతో పరమ శివునికి పూజలు, అర్చనలు నిర్వహించారు. శివాలయాలు శివరాత్రి సందర్భంగా విద్యుత్ దీపాల కాంతులలో దగదగ మెరిసి పోయాయి. భక్తులు ఉపవా సాలు విడిచి పెట్టిన తర్వాత ఆయా బస్తీలలో ఉన్న శివాల యాలలో పూజలు జరిపారు. చార్మినార్ శ్రీ మహాదేవ్ మందిరం లో దేవాలయం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, వ్యా పారులు, గుల్జారాహౌస్, చార్‌కమాన్, రికాబ్‌గం జ్, షక్కర్‌కోట, మిట్టికాషేర్ ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులకు రుద్రాక్షలు పంపిణీ చేశారు.

నిజాంపేట్.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న శివాల యాలన్ని 'ఓం నమ:శివాయ' మంత్రంతో మారుమ్రోగిపోయాయి. ఉదయం 4గంటల నుంచే భక్తులు పోటెత్తడంతో శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నియోజకవర్గం పరిధి దూలపల్లిలో ఉన్న శివాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్వామివారి దర్శించుకొని శివలింగానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉం డాలని ఆ పరమశివుడిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ దూలపల్లి చైర్మన్ నరేందర్‌రాజు, బ్యాంక్ డైరెక్టర్లు చింతల శ్రీనివాస్, చింతల మధుసూధన్, మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, బీఆర్ఎస్ నాయకులు కిరణ్, వెంకటేష్, సతీష్, దేవేందర్, నాగరాజు, రఘునాథ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట.. మహాశివరాత్రి పర్వదినోత్సవం సందర్భంగా బేగంపేట డివిజన్ పరిధిలోని శివాలయాల్లో శంభో హర హర మహదేవ అంటూ భక్తుల శివ నామ స్మరణతో మార్మోగాయి. శనివారం వేకువ ఝామునుంచే ఆలయాలు భక్తుల తాకిడితో కిట కిట లాడాయి. వేకువ ఝామునుంచి ఆలయాల్లో ధార వాహిక అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తుల జాగరణ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక, కార్యక్రమా లు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ శ్రీభక్త హనుమాన్ ఆలయం లోని శ్రీస ప్రర్శవేదిశ్వర (శివాలయంలో) ఆలయ ఫౌండర్ చైర్మన్ పీఎన్ నటరాజ్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రకాశం నగర్‌లోని శ్రీరామలింగేశ్వర దేవస్థానం లో ఆలయ ఈ ఓ విఠలయ్య, దాతలు విశాల్ సూధం. చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు మఠం సదాశివ ఆధ్వర్యంలో శివునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులు నేరుగా శివునికి అభిషేకం నిర్వహించేలా ఏర్పాట్లు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేసారు. ఎస్సీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలోని శ్రీఉమా ముక్తేశ్వర స్వామి ఆలయంలో ఈ ఓ శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో అర్చకులు శ్రీనాథ్ అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పురానాపూల్.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మణేశ్వర స్వామి దేవాలయంలో వేడుకలు వైభవంగా ప్రారంభమాయ్యయి. మహాశివరాత్రి సందర్భంగా గర్భాలయంలో అభిషేకాలు పూజలను నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు లింగానికి పాలాభిషేకాలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ మాచునూరి రాజలింగం, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి సీతారాంరెడ్డి, పాలకమండలి సభ్యులు ఎం.మహేష్, జి.రమేష్, కె.స్వరూపనాయక్, ఎ.శ్రీకాం త్, ఆలయ కమిటి అధ్యక్షులు పి.రమేష్‌కుమార్, ప్రధాన కార్య దర్శి జి.మహేందర్, ఉపాధ్యక్షులు సి.రవీందం, బి.నారాయణ, సంయుక్త కార్యదర్శి అంబటి పాండు, ప్రచార కార్యదర్శి ఆర్.అంజయ్యలతోపాటు భక్తులు పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం తెలంగాణ లింగ్విస్టిక్‌మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌సింగ్ ప్రత్యేక పూజలను నిర్వహించి శివలిం గానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కాగా పలు దేవాలయాలలో భక్తులు తమ ఉపవాస దీక్షలను విరమించారు. దీంతో శివనామ్మసరణం తో పలు ప్రాంతాలు మోరుమోగ్రాయి.

కంటోన్మెంట్‌లో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

కంటోన్మెంట్.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. మహేంద్రహిల్ స్లోని శ్రీ పహాడి హన్‌మాన్ దేవాలయం నిర్వాహకులు సుభాష్ గోయల్, శివగంగా దేవాలయం నిర్వాహకులు నీలిమల ఆధ్వర్ యంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వందలాది మంది భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో అర్ధరాత్రి వరకు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం 6వ వార్డు బోయిన్‌పల్లిలోని శ్రీ వీరాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, ప్రముఖ వ్యాపార వేత్త మాలాద్రి, వి.ఆర్.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ నందకిషోర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ కమిటీ ప్రతినిధులు శంకరయ

విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

శివాలయాన్ని,ఆంజనేయస్వామి విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనపై సివికు ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు ఆనంద్

బేగంపేట ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆలయానికి రంగులు వేసేందుకు వెళ్లిన భక్తులకు శివాలయం,ఆంజనేయ స్వామి విగ్రహాలు ధ్వంసం అయి ఉండటాన్ని గమనించి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలు వెనుక వైపు గేటు ధనియాల గుట్ట పైన చోటు చేసుకుంది. ప్రతి ఏటా ఈ ఆలయం వద్ద మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది పండుగ ముందు రోజైన శుక్రవారం ఇందిరాగాంధీపురం కు చెందిన ఎస్.చంద్రశేఖర్,విజయ్‌లు మధ్యాహ్నాం గం 2.30నిలకు ఆలయం వద్దకు రంగులు వేయించేందుకు వెళ్లాడు.ఈ సమయంలో ఆలయం గోపురం భాగం మొత్తం పగుల గొట్టి ఉండటం,ఆలయానికి ఉన్న తులుపు తాళం పగులగొట్టి ఉండటం,ఆంజనేయ స్వామి విగ్రహం ధ్వంసం అయి ఉండటాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమంలో విజయ్,ఉదయ్,చంద్రశేఖర్,మధు,అశోక్,శ్రీనివాస్,సాయి,శేఖర్,చందు, రాజు,సాయి, నవీన్,ఆంజనేయులు,గోపీ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు తీర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

బిజేపీ రాష్ట్ర నాయకులు దుగ్యాల ప్రదీప్‌కుమార్


స్ట్రీట్ కార్నర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

తార్నాక, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు తీర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బిజేపీ రాష్ట్ర నాయకులు దుగ్యాల ప్రదీప్‌కుమార్ ఆరోపించారు. నాచారం హనుమాన్ నగర్‌లో శక్తి కేంద్రం ఇంచార్జి హనుమంత్ బిరాధర్ ఆధ్వర్యంలో ప్రజా గోస...బీజేపీ బరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి కార్యకర్త స్థానిక సమస్యలపై పోరాడాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఒంకార్, మేరు హనుమంత్, బీజేపీ సీనియర్ నాయకులు పద్మారెడ్డి, గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి రవినాయక్, డివిజన్ సమన్వయ కర్త,జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, విడియాల రవీందర్ రావు, అనితారెడ్డి, నవీన్, చంద్రమౌళి, సాయిగౌడ్, ఉదయ్ కిరణ్, రాజిరెడ్డి, గోపి, యోగేశ్వర్, ప్రతాప్, మంజు వాణి, వరలక్ష్మి,పాదం, వెంకటేష్, లింబాద్రితో పాటు పలువురు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో వైభవంగా శివరాత్రి పండుగ

శివలింగాభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజేందర్, కేశబోయిన శ్రీధర్ తదితర భక్తులు

నాంపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : హిమాయత్‌నగర్ డివిజన్‌లోని వివిధ దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగిన శివరాత్రి పండుగ మహోత్సవ వేడుకల్లో వేలాదిమంది భక్తుల హరహర మహాదేవ, శంభోశంకర్, ఓం నమః శివాయ అంటూ శివనామస్మరణతో ఆయా పూజాది కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రాతఃకాలం నుండే మిన్నంటిన శివాభిషేక పూజలతో ఆధ్యాత్మికశోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవాలయంలో అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు మహాశివరాత్రి సందర్భంగా భారీయెత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినమంటే శివుడి స్వరూపంగా నిర్వహించుకునే పండుగన్నారు. ప్రతీఒక్క హిందువు ఈ మహాశివరాత్రిని ఎంతో పవిత్రంగా భావించి గొప్పపండుగగా జరుపుకొం టారన్నారు. హిమాయత్‌నగర్ డివిజన్ ప్రజలు ఆయా పూజల్లో అధికసంఖ్యలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని వారంటూ అందరికి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఏడు కోట్లు విలువచేసే బంగారు ఆభరణాలతో జంప్ అయిన డ్రైవర్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : రెండు నెలల క్రితం రాధిక దగ్గర డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరిన శ్రీనివాస్ ఎవరైన బంగారు అభరణాలు డైమండ్ నెక్లెస్‌లను ఆర్డర్లు చేసిన వారి ఇంటికి డెలివరీ చేస్తూ ఉంటారు. ఈక్రమంలో మధురనగర్‌లోని అనూష అనే కస్టమర్ ఆర్డర్ చేసిన బంగారు అభరణాలను 50లక్షల రూపాయలకు చేసే డైమండ్‌నెక్లెస్‌ను సేల్స్ మాన్ డెలివరీ ఇవ్వడానికి వెళ్ళగా ఇచ్చివచ్చి చూసేసరికి డ్రైవర్ శ్రీనివాస్‌కారు కనిపించకపోయేసరికి యజమాని రాధికాకు ఫోన్‌చేసి చెప్పాడు.ఈ మేరకు రాదిక ఎస్ఆర్‌నగర్ పోలీసులను ఆశ్రయించి పోలీసులు కేసునమోదు చేసుకుని ఐదు బృందాలుగా డ్రైవర్‌శ్రీనివాస్ కోసం గాలిస్తున్నారు.

బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

బీఆర్ఎస్ ట్రేడ్‌యూనియన్ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

మెట్టుగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: బీఆర్ఎస్ తెలంగాణ ట్రేడ్‌యూనియన్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ భర్తీడే సందర్భంగా కేలండర్ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ వర్కింగ్ ప్రసిండెంట్ జూపల్లి శ్రీనివాస్, శివశంకర్, కరణం మురళి, జహార్, మంజుల పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి

బేగంబజార్, ఫిబ్రవరి 18ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్‌గా భారతీయ జనతా పార్టీ పక్షాన నియమితులైన బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌ను శాలువ కప్పి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో బిజెపి కార్నర్‌మీటింగ్

ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ బస్తీ శక్తికేంద్రంలో బూత్ నెంబర్ 1,2,3 కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాసరావు, బూత్ అధ్యక్షుడు హర్షయాదవ్, శివకుమార్, ప్రవీణ్‌కుమార్ 'ప్రజా గోస-బిజెపి భరోసా' పేరుతో కార్నర్ మీటింగ్ శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ హాజరై ప్రసంగించారు. నిజమైన దళితులకు దళితబంధు అందడం లేదని విమర్శించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ కె.లక్ష్మణ్ చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా జరిగినవి లేదని అన్నారు. బిజెపి కార్పొరేటర్ గెలిచిన తర్వాతనే డివిజన్‌లో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్నర్‌మీటింగ్‌లో బిజెపి నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్ కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, మహమూద్, ఆకుల సురేందర్, సురేశ్, సాయికుమార్, ఆనంద్‌రావు, శివకుమార్, బాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

దేశానికి, రాష్ట్రానికి క్రీడాకారులు మంచిపేరు తీసుకురావాలి

5 దేశాలు, రాష్ట్రాలకు చెందిన 200 మంది పోటీపడ్డ క్రీడాకారులు

కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, వేణుగోపాలచారి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: క్రీడాకారులు దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు వచ్చే విధంగా పోటీ పడాలని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కోహినూర్ కప్ ఇంటర్నేషనల్ రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ 2023 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్త, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ వేణుగోపాలచారితో కలసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆఫ్‌కె స్పోర్ట్స్ ఇండియాతో కలిసి ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు ఛాంపియన్ షిప్ నిర్వహిస్తారు. ఈ ఛాంపియన్ షిప్‌లో 5 దేశాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన 200 మంది పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు, క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో స్పోర్ట్స్ స్టేడియంలు నిర్మిస్తున్నారని అన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తు, స్పోర్స్ కోటాలో ఉద్యోగాలు కూడా ఇస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో రాణించి జాతీయ, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్ రాజశేఖర్, రవినాయక్, మహేష్, గణేష్, స్పోర్ట్స్ నిర్వహకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలు ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక

అదాయపు పన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లవిడియా

సమావేశంలో మాట్లాడుతున్న లవిడియా తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక వేత్తలు వెన్నుముకలాంటి వారని అదాయపు పన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లవిడియా అన్నారు. ఈమేరకు హైటెక్‌సిటీలోని హెచ్‌ఐసిసిలో నిర్వహించిన బిజినెస్ మింట్ 40వ నేషన్ వైడ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా దేశంలోని వివిధ రంగాలకు చెందిన 100మంది వ్యక్తులకు అవార్డులు అందజేశారు. ఈసందర్భంగా లావడియా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకోసమేనని, అయితే కంపెనీలు, పరిశ్రమలు,స్టార్టప్‌ల నుంచి సొమ్మును అందజేసి ప్రభుత్వ వ్యవహారాలను ప్రజలకోసం చేస్తుందన్నారు. పరిశ్రమలు స్టార్టప్‌లు మన భారతీయ వ్యవస్థకు వెన్నుముక అని ఆయన అన్నారు. ప్రజలకు ఉద్యోగాలు, అదనపు సేవలు, విలాసవంతంమైన జీవితాన్ని, భవిష్యత్ కోసం మెరుగైన ప్రపంచాన్ని సృష్టించినందుకు ఆవిష్కరణ కర్తలకు ధన్యావాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీ మాజీ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జెఏ చౌదరి, తెలంగాణ ఐటీ డిపార్ట్‌మెంట్ ఓఎస్డీ ఎల్.రమాదేవి, బిజెపి జాతీయ విభాగం కరుణాగోపాల్, బిఆర్ఎస్ నాయకురాలు మసీబ్ సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రత్యేక పూజలు

శివరాత్రి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అమీర్‌పేట డివిజన్ కుమ్మరి బస్తీలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకు ని పూజలుచేశారు. అనంతరంశివాలయంలో శివలింగానికి పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈసందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానిం చారు. ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనంచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలోఆలయ ఈవో విటలయ్య, మాజీ చైర్మన్ సత్యనారాయణ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు, నాయకులు, సంతోష్, అశోక్ యాదవ్, నరేందర్‌రెడ్డి,గులాబ్ సింగ్ పాల్గొన్నారు.

ద్రావిడ బహుజనుల ఆదర్శపురుషుడు ఆదిశివుడు: ప్రొ.గాలివినోద్‌కుమార్

ఒ.యూలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రొ.గాలి వినోద్‌కుమార్

తార్నాక, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ద్రావిడ బహుజనుల ఆదర్శపురుషుడు ఆదిశివుడని దక్షిణ భారత సమితి కన్వీనర్ డీన్ ఫ్యాకల్టి ఆఫ్ లా ప్రొ.గాలివినోద్‌కుమార్ పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఒ.యూలోని శివాలయంలో ప్రొ.గాలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రొ.గాలివినోద్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని శాస్త్రీయమైన జీవన విధానాన్ని చూపించిన ఆదిగురువు శివుడని కొనియాడారు. వర్ణాంతర వివాహాలని స్త్రీకి సమ భాగస్వామ్యాన్ని వ్యక్తిగత ఆస్తిని రద్దు చేయాలని భోదించిన ఆదిగురువును ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. ప్రజల మధ్య శాంతి సమానత్వాన్ని బోదించిన శివుడు శ్రీరాముడి కంటే ఆదర్శపురుషుడని కొనియాడారు. ఆయన జ్ఞాన మార్గాన్ని బహుజనులు ఆచరించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శివశంకర గురువు విశ్లేషకులు మూర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'మన ఘంటసాల' గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ (గిఫ్ట్) సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల శతజయంతి సందర్భంగా డాక్టర్ పిఎస్.గోపాలకృష్ణ రచించిన 'మన ఘంటసాల' గ్రంథావిష్కరణ కార్యక్రమం 20న సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ వైస్‌చైర్మన్ డాక్టర్ తెన్నేటి సుధాదేవి, ట్రస్టీ శైలజ సుంకరపల్లి వివరించారు. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అధికార భాషాసంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి హాజరవుతారని, సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారని, కార్యక్రమంలో సినీగేయకవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, బిజెపి ఎపి విభాగం కోశాధికారి వేమరాజు సత్యమూర్తి, జేవి.పబ్లికేషన్స్ జ్యోతి వలబోజు తదితరులు పాల్గొంటారన్నారు.

కేంద్ర పథకాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఎర్రగడ్డలో ప్రజాగోస బజేపి బరోస కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన భాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంటుందని కేంద్ర మంత్రికిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎర్రగడ్డలో డాక్టర్ఎమ్‌వి గాయత్రి దేవి ఆధ్వర్యంలో ప్రజాగోస బిజేపి బరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పరిస్థితుల గురించి ఇంటి వద్దకే వెళ్ళి ప్రజలకు వివరించేందుకు ఈకార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నరేంద్ర మోదీ దేశప్రధాని అయినతర్వాత కరెంటు కోతలు లేవు. మతకల్లోహాలు లేవు, ప్రజలంతాశాంతి యుతంగా జీవిస్తున్నారని అన్నారు. పేదలకు 5కేజీల బియ్యం, 0అకౌంట్ ఓపేన్ చేయించిన ఘనత, ప్రతి పేద వాడికి గ్యాస్‌ను అందించిన ఘనత,మోదీకే దక్కుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో ప్రతిపేదవాడికి కార్పోరేటర్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునేందుకు ప్రధానిఅవకాశం కల్పిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో ఆ పథకం అమలు కాకుండా అడ్డుకున్నారన్నారు. బ్యాంకుల ద్వారా పొదుపు సంఘాలకు మోదీ సుమారు 20లక్షలలోన్‌లు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ దాదాపు9సంవత్సరాల పరిపాలనలో ఏకొక్కరు డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని ఆయనమాత్రం 10ఎకరాలలో ఇళ్ళు నిర్మించుకున్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని దళితులని మూడుఎకరాల పొలం,నిరుద్యోగ మృతి 3వేలుఇస్తానని హామీ ఇచ్చారే తప్ప ఏహామి నెరవేర్చలేదనిఅన్నారు. తెలంగాణ సాధనలో 1200 మందిబలిదానం చేస్తే ఆయన మాత్రం అధికారంలో తెలంగాణద్రోహులతో పాలన చేస్తున్నారని తెలిపారు. బిజేపి పార్టీ తెలంగాణలో బలపడుతుందంటే దీనినిచూసితట్టుకోలేక సిఎం ప్రతి రోజుప్రధాని మోదీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.బిజేపి పార్టీ అన్ని వేళల ప్రజలకు అండగానిలిచే పార్టీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుబర్గ ఎంపీ ఉమేష్‌యాదవ్, హైదారాబాద్ సెంట్రల్‌జిల్లాబిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, జూబ్లిహిల్స్ బిజేపి కన్వీనర్ కుంబాల గంగరాజు, సీనియర్ నాయకులు లంకలదీపక్‌రెడ్డి, కిలారీ మనోహర్, ప్రేమ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిది కొలన్ సత్యనారయణ, ఆదిత్య,మనీష్,యాదిలాల్, బి నాగేశ్వర్‌రావు, ఈదుల గంటి రాజేష్, రామ్‌చందర్, డాక్టర్ ధరణి శాంతన్, డాక్టర్‌దృవ్, డాక్టర్ చాముం దేశ్వరి, హైమన్, గూడురి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు

మందిరాల వద్ద తెల్లవారు జాము నుంచే బారులు తీరిన భక్తులు

మహాశివరాత్రి సందర్భంగా రామారావునగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా శనివారం దేవాలయాలన్ని శివనామస్మరణంతో మారుమ్రోగాయి. తెల్లవారుజామునుంచే భక్తులు భారులు తీరారు. ఎక్కడ చూసిన ఆలయాల వద్ద భక్తులు శివుని దర్శనం కోసం బారులు తీరారు. రామూరావునగర్‌లోని శ్రీవిజ్ఞేశ్వరశివపార్వతి ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత ఆలయంలోఉదయంనుంచే స్వామి వారికి అభిషేకంతో పాటు స్వామి వారిని దర్శించుకున్నారు.అదేవిధంగాఆదివారం ఉదయం పల్లకి సేవా ఊరేగింపు ఉంటుందని అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడాఏనిర్వహిసునతన్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు నాగుల సత్యం, ఎన్ నరినసంహ, రామకృష్ణ, శివయ్య,సాంబశివ,వెంకటయ్య యాదవ్,కృష్ణయ్య,సుభాష్ రెడ్డి, రఘుపతి, నర్సింగరావు, భిక్షపతి,ఆవుల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

జిటియస్ దేవాలయంలో.. మహాశివరాత్రి సందర్భంగా జిటియస్‌కాలనీ శ్రీవీరాంజనేయ భవవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో శివాలయంలో శివరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్దలతో జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈవేడుకల్లో స్థానిక కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్, ఆలయ చైర్మన్ చిన్నరమేష్,విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

బోరబండ స్వరాజ్‌నగర్‌లో.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం బోరబండ స్వరాజ్‌నగర్ లోని శ్రీహరిహరక్షేత్రంలో పెద్ద ఎత్తున పూజకార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈకార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు కలవల సత్యనారయణరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.NO.3385 OF 2021
Between :
Canara Bank, I S Sadan Branch, Hyderabad
...Plaintiff
AND
Sri C.Balu
...Defendant
To,
Sri C.Balu S/o C.Pentaiah, aged about 39 years, Occ: Business, R/o 17-1-181/1/80, Madannapet, Chandraiah Huts, Saidabad, Hyderabad- 500059. Ph.No.9553676245.
Take Notice that the above nemed Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.1,50,173/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **16th March, 2023, at 10.30** am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//BY ORDER OF THE COURT//
Sd/-N.VENUGOPALA RAO,
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad.Cell:98492 64568

PUBLIC NOTICE
The General public is hereby informed that 1. Mr. Aila Srinivas S/o Late A.Ramuu 2. Ms Aila Pranathi D/o Aila Srinivas & 3. Mr. Sai Bhavin Aila S/o Aila Srinivas are proposing to mortgage the below mentioned property in favour of my client Aditya Birla Finance Limited having its office at Somajiguda, Hyderabad in order to avail a loan facility. If anybody has any claim, right, title, interest or objections whatsoever in respect of the above property may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.
SCHEDULE OF PROPERTY
All that the House No.1-98/21/B/1, area 100 Sq.yards and part of Plot No.54, area 30 Sq.yards, total admeasuring 130 Sq.yards or 108.68 Sq.mtrs, in survey No.10, situated at Madhapur Village, Serilingampally Mandal, under GHMC, Ranga Reddy District and Bounded by: North: Neigh's Houses, South: 20' Wide Road, East: 20' Wide Road, West: 20' Wide Road.
Sd/- K. RAJA GOPAL REDDY & Associate Advocates
Flat No.105, Sai Swaroop Apartments, Lane Beside to Hotel Central Park, Hyderguda, Hyderabad-29.
040-23210728, 9866313940

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II, AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A. No. 888 of 2022
Between:
IDBI Bank Ltd
Kukatpally Branch, Medchal-Malkajgiri District
Rep by its Asst General Manager ...Applicant
And
M/s.Sri Engineers & others ...Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s.Sri Engineers
rep by its Prop. Mr.P.Naga Raju Flat No.202, Part A, Second Floor, Kirity Plaza, Behind Dr Narayana College, Old Alwal, Secunderabad - 500 010
2. Mr.P.Naga Raju, s/o Srr.P.Sathaiah, aged 41 yrs R/o.H.No.162/2/3, Plot No.19, Tirumala Enclave, Old Alwal, Medchal-Malkajgiri District,Telangana 500 010
3. Mrs.Venkata Naga Lakshmi w/o Late P.Narayana, aged 43 yrs R/o.H.No.P-367, Road No.5, Alwal Hills, Alwal, Secunderabad Telangana 500 009
....Defendant/s
Please take the summons in the above O.A. No. 888/2022 filed by the applicant for recovery of money of Rs.24,14,305.09/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 27/03/2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are directed to appear before this Tribunal at Debts Recovery Tribunal -II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or through an Advocate and file Written Statement on 27/03/2

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి తదితరులు

వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి

ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పరస్కరించుకుని ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, హబ్సిగూడ, చిలుకానగర్, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాలకు శనివారం ఉదయంనుంచే భక్తులు పోటెత్తారు. రామంతాపూర్‌లోని పురాతన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వెల్లంకి నరేందర్‌ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జరిగిన స్వామివారి ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావ్, కక్కిరేణి చేతన, పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి, అర్చకులు మోత్కూరి శేఖర్‌బాబు శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

చిలుకానగర్‌లో.. చిలుకానగర్ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటి అధ్యక్షుడు బూర్గుల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజు, ఆలయ కమిటి నేతలు దాసరి కృష్ణ, జెల్లి మోహన్ తదితరుల ఆధ్వర్యంలో ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సం ఘనంగా నిర్వహించారు.

శివనామస్మరణలో మార్మోగిన ఆలయాలు

జిల్లెలగూడ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బాలాపూర్ మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. పవిత్ర పర్వదినం కావడంతో మండలంలోని జిల్లెలగూడ, మీర్‌పేట్, బడంగ్‌పేట్, గుర్రంగూడ, బాలాపూర్ తదితరగ్రామాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. జిల్లెలగూడలోని పురాతన శివాలయంలో, మీర్‌పేట్‌లోని కాశీనర్మదేశ్వర సా్వమి ఆలయంలో, గుర్రంగూడ బృందావన్ కాలనీలో ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో, బడంగ్‌పేట్‌లో శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో, బాలాపూర్‌లోని మహాదేవర ఆలయంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

ఆధిపత్యాన్ని మూఢత్వాన్ని ప్రతిఘటించడమే భాగ్యరెడ్డివర్మకు నివాళి

భాగ్యరెడ్డివర్మకు నివాళులర్పిస్తున్న జెఎసి నాయకులు

తుర్కయంజాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : అధిపత్యాలను మనువాదాన్ని ప్రతిఘటించడంద్వారానే మహనీయుల లక్ష్యాలు సాధించుకోవాలని సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ చూపిన బాటలో మూఢనమ్మకాలను పారద్రోలే కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని స్వేచ్ఛ జెఎసి రాష్ట్ర నాయకులు ఎ.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. భాగ్యోదయం పేరుతో 10వ తరగతి టెక్స్ట్ బుక్‌లోని భాగ్యరెడ్డి వర్మ జీవిత పాఠం బహిరంగ బోధన కార్యక్రమాన్ని స్వేచ్ఛ జేఏసి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భాగ్యరెడ్డివర్మ మూఢనమ్మకాలు, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా తుదిశ్వాస వరకు పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, కేవీపీఎస్, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మినగర్‌లో బిజెపి కార్నర్ మీటింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ప్రజాగోస-బిజెపి భరోసా సమావేశాల్లో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మి నగర్‌లో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, అమరేష్‌రెడ్డితో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న స్వాతి అమరేందర్‌రెడ్డి దంపతులు

తుర్కయంజాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిట మునగనూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

మహాశివరాత్రి శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ సిఫైల్ కాలనీలోని సిద్ధివినాయక దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓంప్రకాష్, సోమయ్య, జగన్మోహన్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

మినీ శిల్పారామంలో ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని మినీ శిల్పారామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సరస్వతి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు భవిష్య నిఖిల్ శిష్య బృందంచే భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాంజలి, మహాగణపతిమ్, గరుడ గమన, స్వాగతం కృష్ణ, మాణిక్య మీనం, కృష్ణ కలయంసఖి, మహాలక్ష్మి స్తోత్రం, రామకోదండరామ, కోలాటం, రామచంద్రాయ తదితర అంశాలను కళాకారులు వినీత, ద్యుతి, దీక్షిత, గాయత్రి, అక్షయ, అవంతిక, కౌశిక, శృతి తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వస్తుందని నిర్వహకులు తెలిపారు.

ద్వారకామాయి పీఠంలో ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకాలు

పూజలు నిర్వహించిన పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రశాంతిహిల్స్‌లోనున్న శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో శనివారం మహా శివరాత్రి పర్వదిన పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి అయిన శ్రీ పాద శ్రీవల్లభులవంశంలో 34వతరానికి చెందిన పూజ్యశ్రీ గోపాల కృష్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో పర్వదిన పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఇందులో భాగంగా బాబా సన్నిధిలో ప్రతిష్టించిన మహిమాన్విత శివలింగానికి స్వామీజీ ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా బాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, బాబా భక్తులు లలిత్ సాయికుమార్, రాధాకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, జమునారెడ్డి, అనితారెడ్డి, లక్ష్మణాచారి, శోభారెడ్డి, శ్రీనివాస్, సాయి, శశికళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు, భూకబ్జాలపై బిజెపి పోరాటం : చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

శక్తి కేంద్రం సమావేశంలో ప్రసంగిస్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు, అధికార పార్టీ నేతల అక్రమాలపై బిజెపి పోరాటాలు చేస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ బిజెపి శక్తి కేంద్రంలో జరిగిన కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అల్మాస్‌గూడలో పాత కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ అక్రమ లే ఔట్లలో ఏర్పడిన కాలనీల్లో అభివృద్ధే లేదనీ అదే విధంగా పార్కు స్థలాలను సైతం కబ్జాదారులు వదలలేదని ఆయన ఆరోపించారు. కాలనీలసమస్యలు, కబ్జాలపై బిజెపి రానున్న రోజుల్లో పోరాటాలు చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి శూరకర్ణారెడ్డి,జక్కిడి జంగారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి,అల్మాస్‌గూడ డివిజన్లలోని బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో ఉపాధ్యాయ ఎన్నికల సన్నాహక సమావేశం

సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి సన్నాక సమావేశం సరూర్‌నగర్ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ దిల్‌సుఖ్‌నగర్ బాగ్ సంపర్క ప్రముఖ్ నరసింహ, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో అభ్యర్థిని గెలిపించేందుకు వ్యూహరచన చేశారు.

క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి : దేప

బ్యాటింగ్ చేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: క్రీడల ద్వారా పోటీ తత్వం పెరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ విక్టోరియా మెమోరియల్ హోమ్స్‌లో బీసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, వేముల రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా భాస్కర్‌రెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసి సంఘం నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రాము), తలాటి రమేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ, చౌటుపల్లి సురేష్, జంగం తిరుపతి, కట్టా హరీష్, సుచిత్‌కుమార్, నాగరాజు, సుధాకర్‌గౌడ్, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో కల్యాణ మండపం

లక్ష్మీనారాయణకాలనీలో కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణకాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన స్వామి వారి కల్యాణ మండపాన్ని శనివారం కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తున్నామన్నారు. ఆలయంలో కల్యాణ మండపం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. భక్తులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లుకాస్, వాసిరెడ్డి శ్రీధర్ ప్రసాద్, నాగేశ్వర్‌రావు, అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, బ్రహ్మచారి, మాచర్ల ప్రతిభ, మధుబాబు, పెద్ద వెంకట్ రెడ్డి, అశోక్‌గౌడ్, బిక్షపతిచారి, పల్లె రవికుమార్, జాకిర్, చిన్న ప్రసాద్, ప్రదీప్, దుర్గా ప్రసాద్, నాగరాజు, అరవింద్, నిరంజన్‌రావు, మీసాల రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శివయ్యకు దేప దంపతుల పూజలు

పూజలు చేస్తున్న దేప సురేఖభాస్కర్‌రెడ్డి దంపతులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ అల్కాపురికాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆర్కెపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి కుటుంబ సమేతంగ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో దినదినం అభివృద్ధి చెంది, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పగడాల శ్రీశైలం, పెద్దపూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి బిజెపి పోరాటం : సామ రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:డివిజన్లో సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా గడ్డిఅన్నారం డివిజన్ కోదండరామ్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ శక్తి కేంద్ర పరిధిలో పర్యటిస్తుంటే అనేక సమస్యలు బయటపడ్డాయన్నారు. మ్యాన్ హోల్‌లో డీసీఎం కూలి 2 నెలలు గడుస్తున్నా మ్యాన్‌హోల్‌ను రిపేర్ చేయలేదన్నారు. సమస్యలు తెలుసుకొని ప్రజలకు భరోసా ఇవ్వడం కోసమే శక్తి కేంద్రం ద్వారా పోరాడి, ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ డబల్‌ఇంజన్ సర్కార్‌ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, గిరీష్‌గౌడ్, గిరీష్, హర్ష, భీష్మ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయానికి కార్పొరేటర్ సతీష్ విరాళం

రామంతాపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని పురాతన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధికి జవహర్‌నగర్ కార్పొరేటర్ సతీష్‌కుమార్ శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయం వెనుక నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణం కోసం తన స్వయంగా రూ. లక్ష 116 విరాళం అందజేశారు. దేవాదాయశాఖ డిప్యూటికలెక్టర్ రమాదేవి, ఆలయం కార్యనిర్వహణ అధికారి వెల్లంకి నరేందర్, ఆలయం మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి తదితరుల చేతుల మీదుగా కార్పొరేటర్ సతీష్‌కుమార్ విరాళం అందజేశారు.

తెలంగాణ పేరును జాతీయ స్థాయికి చాటిన ఇన్‌స్పెక్టర్ మన్మోహన్

పోలీస్ డ్యూటీ మీట్లో బంగారు పతకం అందుకుంటున్న దృశ్యం

కుషాయిగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ పోలీసు వ్యవస్థకు గర్వకారణమని రాచకొండ పోలీసు వ్యవస్థ ప్రశంసిస్తోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న గత కుషాయిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎల్లంల మన్మోహన్‌యాదవ్ మధ్యప్రదేశ్ భూపాల్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లా పరీక్షల్లో ప్రథమ స్థానాన్ని జాతీయస్థాయిలో సాధించిన సందర్భంగా ఆయనకి బంగారు పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించడానికి తన గురువు అప్పటి ఇన్‌స్పెక్టర్, నేటి రాచకొండ ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ ప్రతాప్‌మూలంగా 2012 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన గురువుతో పాటు మూడు పథకాలను సాధించానని తెలిపారు. జాతీయ బ్యూటీ మీట్‌లో అందజేసే ఐదు విభాగాల పరీక్షల్లో లా న్యాయ విభాగంపై బంగారు పతకం సాధించడం అరుదైనదని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

ప్రజల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్

శంకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న వెంకటరమణ తదితరులు

మలక్‌పేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని బేగంబజార్‌డివిజన్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. 4 పర్యాయాలు కార్పొరేటర్‌గా ఎన్నికవడంతోపాటు జిహెచ్ ఎంసి ఫ్లోర్‌లీడర్‌గా నియమితులైన శంకర్‌యాదవ్‌ను హైదరాబాద్ ఆనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో వ్యాపారస్తుల బృందం ఘనంగా సన్మానించారు. శంకర్‌యాదవ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని వెంకటరమణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, తరుణ్‌కుమార్, బండారు శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా పూజలు

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని లక్ష్మిప్రసన్న తదితరులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్, సాగర్‌కాంప్లెక్స్ ఫేస్-2కాలనీలో శ్రీ రేణుక రాజేశ్వరిపీఠం జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాన్యు రుద్ర సహిత నవ చండీ మహా యాగంలో 2వరోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, సిఐ సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, ప్రదీప్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సోమనాథ క్షేత్రంలో... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ సాయిరాంకాలనీ సోమనాథక్షేత్రంలో మహాశివుణ్ణి దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.కౌశిక్‌మహర్షి, కె.రఘు, సంజీవ, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు

పూజలు చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, వాసుదేవ్‌గౌడ్

తార్నాక, నాచారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని తార్నాక డివిజన్‌లోని ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విజయ డెయిరీ క్వార్టర్స్ ముత్తమ్యతోటలో ఉన్న శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చి శివుడిని దర్శించుకున్నారు. అదేవిదంగా లాలాపేట్, ఇందిరానగర్ తదిర ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రవితో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వర స్వామిని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మల్లాపూర్ డివిజన్‌లో.. మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ నందీశ్వరాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులతో కలసి అమ్మవారికి, శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, శ్రవణ్, ప్రవీణ్, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న దేవాలయం సబ్యులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : నాగోలు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతులకళ్యాణం మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగోలు శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ మరకత లింగ దేవాలయంలో శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అభిషేకాలు వేదబ్రాహ్మణుల మంత్రంమధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేవాలయం చైర్మన్ ఎగ్గే మల్లేశం, డైరెక్టర్లు అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రాల ముత్యాలుగౌడ్, కట్ట ఈశ్వరయ్యగౌడ్, నాగోల్ సుధాకర్‌చారి, కొలను నరసింహగౌడ్, చంద్రశేఖర్ ఆజాద్, బద్దం మహేందర్‌గౌడ్, రామకృష్ణగౌడ్, చెరుకు మధుసూదన్‌గౌడ్, రంజిత్, బద్దం ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పూజల్లో పాల్గొన్న సుందర్‌రెడ్డి దంపతులు

సైదాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మహా శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో దేవాలయాలు మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివుడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ఆవరణలోని శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. చంపాపేట, సైదాబాద్, ఐఎస్ సదన్, లింగోజిగూడ డివిజన్లలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మలక్‌పేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు

పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ బాబు సుదర్శన్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న స్వామి సూర్యపాదజీ, స్వామి రిషిదేవరత్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి దంపతులు

పూజలు నిర్వహిస